




దేశీయ మార్కెట్ పెంపుపై దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు : దేశ వ్యాప్తంగా ఆక్వా రంగంలో అగ్రగామిగా నిలిచినజిల్లా ప్రస్తుతం దేశీయ మార్కెట్ పెంపుపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆనం వెంకటరమణారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం 'రొయ్యలు తినండి.. ఆరోగ్యంగా ఉండండి' అన్న నినాదంతో దేశీయ మార్కెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ని నెల్లూరు ఆక్వా ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి ట్రంకురోడ్డు, మినీ బైపాస్ తదితర ప్రాంతాల్లో బైక్ ర్యాలీ ,రోడ్డు షో కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌ఎపిఎ జిల్లా అధ్యక్షులు కె.మురళీకృష్ణారావు, జనరల్ సెక్రటరీ జయబాబు తోటా, డాక్టరు పి.హరినాథ్‌రెడ్డి ,పలువురు మత్స్య శాఖ అధికారులు, యూనివర్సిటీ నిపుణులు, ఎగుమతిదారులు, డీలర్లు, రైతులు, ఆక్వా రంగ ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రతి ఇంట వెలుగులు నిండాలి..!

- ○నింగినంటుతున్న టపాకాయల ధరలు
- ○కలెక్టర్, ఎస్‌పి ఆదేశాలతో దుకాణాలు నియంత్రణ
- ○241 దుకాణాలకు అనుమతి
- ○జనావాసాల్లో నిషేధం
- ○నేడు దీపావళి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేడు దీపావళి రోజు వెలుగుల కన్నా.. టపాసుల సందడే ఎక్కువగా కనిపిస్తుంది. ఇది ఒక పెద్ద వ్యాపారంగా మారిపోయింది. నేడు ఒక్కరోజే వందల కోట్ల వ్యాపార లావాదేవీలు జరగనున్నాయి. తమిళనాడులోని శివకాశి నుంచి టపాలు తీసుకొచ్చి ఇక్కడ అమ్మకాలు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాపితంగా గోదాముల్లో నిల్వచేసి అమ్మకాలం

ప్రతి ఇంటా దీపావళి వెలుగులు నిండాలి.. నేడు దీపావళి జరుపుకోడానికి ప్రజలు సిద్ధమయ్యారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి ఒక వ్యాపార సామ్రాజ్యంగా మారింది. దీపాలు, టపాకాయలు వ్యాపారుల అత్యుత్సాహంతో సాగుతోంది. పేద, మధ్యతరగతి.. ధనికా తేడా లేకుండా అందరూ కలిసి జరుపుకునే దీపావళి కుటుంబాల్లో ఉత్సహం నింపుతోంది. గతంలో రాజకీయ నాయకులు ప్రోత్సాహంతో విచ్ఛలవిడిగా రోడ్లుమీద, జనావాసాల మధ్యలో ఏర్పాటు చేసి టపాసుల అంగళ్ల ఈ ఏడాది ఎక్కడా కనిపిచండం లేదు. ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన పేలుడులో ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎస్‌పి అజిత ఆదేశాలతో జిల్లాలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాపి తంగా 241 దుకాణాలకు మాత్రమే అనుమతి మంజూరు చేశారు.

చేసేవారు. ఏడాది సంపాదన ఒక్కరోజే వస్తోంది. దీంతో రాజకీయ నాయకులు ప్రోత్సాహంతో ఎక్కడపడితే అక్కడ దుకాణాలు ఏర్పాటు చేసేవారు. గత ఏడాది వరకు ఇదే తంతు జరిగింది. ఆర్‌డిఒ, పోలీసు అనుమతి లేకుండా ఇష్టానుసారం షాపులు ఏర్పాటు చేసేవారు. నిబంధనలు, హెచ్చరికలు పాటించేవారు కాదు. పదేళ్ల కిందట పెన్నా పొర్లు కట్టవద్ద టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి సుమారు 14 మంది మృతి చెందారు. కనీస జాగ్రత్తలు పాటించని కారణంగా అమాయకులు బలైపోయారు. జిల్లాలో ప్రస్తుతం ఏడు టపాసుల తయారీ కేంద్రాలు, 10 వరకు గోదాములు నిర్వహిస్తున్నట్లు ఫైర్ అధికారులు తెలిపారు. ఇక్కడ చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా పెద్ద నష్టం వస్తుంది. ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లాలో టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు వల్ల ఆరుగురు మృతి చెందారు. జాగ్రత్తలు పాటించ చకపోవడం, నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం ఇప్పుడు జాగ్రత్త పడింది. జిల్లాలో ఎన్ని గోదాములు, తయారీ కేంద్రాలు న్నాయో అక్కడ పరిశీలన చేశారు. కలెక్టర్ ఈ విషయం సీరియస్‌గా తీసుకోవడంతో అధికారులు అనుమతులు విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. ఆర్‌డిఒ, పోలీసుల అనుమతి తప్పని సరిగా చేసుకొవాల్సి వచ్చింది. గతంలో ఆ పరిస్థితి కనిపించలేదు. రాజకీయ నేతలు అధికారులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాకపోవడంతో ప్రత్యేకంగా కేటాయించిన చోటే షాపులు ఏర్పాటు చేసు కున్నారు. షాపుల వద్ద జాగర్తలు తీసుకుంటున్నారు. ఇసుక బకెట్లు, గ్యాస్, వాటర్ వంటి సదుపాయాలు కల్పించారు.



విఆర్‌సి సెంటర్‌లో క్రాకర్స్ కొనుగోలు దారులతో సందడి

రాజకీయ నేతలకు చెక్...!

జిల్లాలో నిన్నటి వరకు టపాసుల తయారీ కేంద్రాలు, గోదాములు అనుమతుల్లోనూ రాజకీయ నేతల ప్రమేయం కనిపించింది. గతంలో అగ్నిమాపక అధికారులు, రెవెన్యూ, పోలీసుల అనుమతులతో కేంద్రాలు ఏర్పాటు చేసుకునేవారు. ఇప్పుడు అవకాశం లేకుండా పోయింది. కలెక్టర్, ఎస్‌పి ప్రత్యేక ఉత్తర్వులతో అధికారులు పక్కాగా ఏర్పాటు చేశారు. షాపుల కేటాయింపుల్లో రాజకీయాలు జరిగినా, ఎక్కడపడితే అక్కడ షాపులు పెట్టడానికి అవకాశం లేకుండా చేశారు. నెల్లూరు నగరంలోని విఆర్‌సి, వైఎంసి. ఆర్‌ఎస్‌ఆర్, బైపాస్, మెడికోవల్ ప్రాంతాల్లో షాపులు కేటయించారు. నెల్లూరు, నగరం రూరల్‌లోనే సుమారు 132 షాపులకు అనుమతి ఇచ్చారు. కావలి డివిజన్‌లో 42, ఆత్మకూరు డివిజన్‌లో 37, కందుకూరు డివిజన్‌లో 30 షాపులకు మాత్రమే ఆర్‌డిఒలు అనుమతి ఇచ్చారు. మరోకెక్కడా షాపులు పెట్టడానికి అవకాశం లేదని, ఒకవేళ పెడితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరంలోనూ ఎక్కడా షాపులు రోడ్డుపైనా, జనావాసాల మధ్యలో పెట్టలేదు. గత ఏడాది ఎక్కడపడితే అక్కడే కనిపించాయి. ఇప్పుడు నేరుగా షాపుల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే వర్షం రావడం, అల్పపీడనం ఏర్పడంతో వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు.

లక్ష్మీనాయుడు హత్యను

సామాజిక వర్గాలకు అంటకట్టొద్దు..!

- ◆రాష్ట్ర మంత్రులు అనిత, నారాయణ హితవు
- ◆దారకానిపాడులో బాధిత కుటుంబానికి పరామర్శ
- ◆జనసేన ఎంఎల్‌ఎ 'బొలిశెట్టి' రూ. 2.50 లక్షలు సాయం



మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు, అనిత, నారాయణ

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి అనిత, పురపాలక శాఖా మంత్రి నారాయణ, జనసేన ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాసులు హామీనిచ్చారు. ఈనెల 2వతేదీన గుడ్లూరు మండలంలోని రాళ్లపాడు వద్ద హత్యకు గురైన దారకనిపాడుకు చెందదిన తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు కుటుంబాన్ని మంత్రులు పరామర్శించారు. సాయంత్రం 7 గంటలకు గ్రామానికి చేరుకున్న వారు లక్ష్మీనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. హత్య జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు హత్యను రెండు వర్గాల మధ్య జరిగినదిగా చూపొద్దన్నారు. అది ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవని తెలిపారు. ఏది ఏమైనా జరిగిన సంఘటన చాలా విషాదకరమని విచారం వ్యక్తం చేశారు. తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామన్నారు. తమ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ . లోకేష్ బాబుల దష్టికి తీసుకెళ్లి నిందితులకుశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగాఉంటామని తెలిపారు. తొలుత జనసేన ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి జనసేన అండగా ఉంటుందన్నారు. ఈ ఘటనను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. తక్షణ సాయంగా రూ. 2.50 లక్షలు ఆర్థిక సాయం అందించారు.

వంగీవీటి నరేంద్ర, రామచంద్ర యాదవ్ భరోసా..

కాపు నాయకులు వంగవీటి నరేంద్ర దార కాని పాడు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించడం పరామర్శించారు.కాపులపై ఈ విధమైన హత్యాకాండ సరికాదన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిసివై పార్టీ నేత రామచంద్ర యాదవ్ కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లేనే ఈ హత్య జరిగిందనాన్రు. తాను బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. దోషులకు పూర్తిస్థాయిలో శిక్షణ పడేంత వరకుపోరాడతానని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలపై దృష్టిసారించడం సంతోషం

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్



మాట్లాడుతున్న ఎన్‌జిఒ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దష్టి సారించడం, ముఖ్యమంత్రితో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు ం దాదాపు జరగడం సంతోషదాయకమని జిల్లా ఎన్‌జిఓ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎన్‌జిఓ భవనంలో ఏపీ ఎన్జీజీవోస్ సంఘం జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ విలేకర్లతో మాట్లాడారు. దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి, ఆర్థిక శాఖ మంత్రి కి, వైజాగ్ శాఖ మంత్రి కి, పౌర సరఫరాల శాఖ మంత్రికి, చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్ కి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి విద్యా సాగర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఏ రమణ ధన్యవాదాలు తెలిపారు. ఏపిఎన్‌జిజిఒ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు పల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ పెంచలయ్య, రాజేంద్ర, కిరణ్ కుమార్, సతీష్, కష్ణం రాజు, కష్ణ కుమార్, నగర శాఖ సభ్యులు మధు, రాధ కృష్ణ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -సైదాపురం : గత ప్రభుత్వ హయంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేసి కార్మికుల కడుపు కొట్టారని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ విమర్శించారు. సైదాపురం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో మూడు లక్షల మంది పైగా భవనిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి కార్మికుల కడుపు కొట్టిందన్నారు. ఈ ప్రభుత్వమైనా భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిసిఐటి జిల్లా నాయకులు పి ,శ్రీనివాసులు, నాయకులు శివయ్య, చింతగుంట శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు , కుంచం శీనయ్య మాట్లాడారు.



మాట్లాడుతున్న నాయకులు

బాస్కెట్‌బాల్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : టి ఆర్ ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల బాస్కెట్‌బాల్ క్రీడా మైదానంలో జిల్లా స్త్రీల. పురుషుల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక ఆదివారం జరిగింది. ఎంపికలో జిల్లా నుంచి సుమారు40 మంది పురుషులు 30 మంది మహిళలు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనపరిచిన 12 మంది పురుషులు12 మంది మహిళలు జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ జట్లు 11వ సీనియర్ రాష్ట్ర ఛాంపియన్షిప్ విశాఖపట్నంలో నవంబర్ ఏడవ తేదీ నుండి. 10వ తేదీ వరకు జరుగు పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్.వలెటి రవీంద్ర, సెక్రెటరీ తోట్టెంపూడి సుబ్బారావు మాట్లాడుతూ ఛాంపియన్షిప్ లో పాల్గొని బాగా ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, తద్వారా క్రీడాకోటాలో ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. అసోసియేషన్ మెంబెర్ సయ్యద్ జిలాని భాషా, పిడి. యు సుబ్రహ్మణ్యం. పిడి పోతురాజు. పిడి రమ్య పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి తదితరులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి బుర్రా మదుసూదన్ యాదవ్ కూడా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయుడు అశోక్‌బాబుకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 2వ తేదీన కారు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు యాదన బోయిన అశోక్ బాబు సంస్మరణ సభ కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అధ్యక్షతన ఆదివారం జరిగింది. అశోక్‌బాబు సేవలను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ తరపున అశోక్ బాబు కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు నగదును చెక్కు రూపంలో వారి కుటుంబానికి అందజేశారు. రాష్ట్ర ఎస్ టి యు అధ్యక్షులు, ఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి, ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు,నెల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ ఎస్ సాయి, ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఎస్ టి యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సిరిమామిళ్ల ఆదినారాయణ,ఎస్ టి యు నెల్లూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గద్దగుంట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ పథకమూరి కష్ణయ్య , మేకల మోహన్ రావు, చాతల వెంకటేశ్వర్లు, మిగిలి కొండయ్య, ఏపీటీఎఫ్ , యుటిఎఫ్, బి టి ఏ, యాదవ్ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

డిఎ విడుదలపై హర్షం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ (3.64)రూపంలో ఇచ్చింది తక్కువే అయినా గౌరవంగా ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలియచుస్తున్నామని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాటకం తిరుమలయ్య, సిహెచ్ చెన్నయ్య తెలిపారు. ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దష్టి సారించడం శుభపరిణామంగా భావిస్తూ ఈ పరిణామాన్ని స్వాగతిస్తున్నామని ఏపిజిఈఎ జిల్లా కార్యవర్గం పేర్కొంది. ఆదివారం నగరంలోని ఐఎంఏ హాల్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు బి సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.లక్ష్మిపతి, రాష్ట్ర కార్యదర్శి ఎస్. చక్రవర్తి మాట్లాడారు.

'ఎల్‌ఐసి'లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సరికాదు

ఎఓఐ రాష్ట్ర కార్యదర్శి రవి కిషోర్ డిమాండ్



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి కందుకూరు : భారతీయ జీవిత బీమా సంస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వెంటనే నిలిపివేయాలని ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎఒఐ) రాష్ట్రప్రధాన కార్యదర్శి బి రవి కిషోర్ డిమాండ్ చేశారు.ఆదివారం ఎల్‌ఐసి ఎఒఐ నెల్లూరు డివిజన్ 6వ మహాసభలు బెజవాడ శివయ్య అధ్యక్షతన కందుకూరు దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ఈ సందర్భంగా రవి కిషోర్ మాట్లాడుతూ ఎల్‌ఐసి ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ 50 లక్షలు పెంచాలని, వయోపరిమితి 85 ఏళ్లకు పెంచాలన్నారు. ఏజెంట్లు అందరికీ మెడి క్లెయిమ్ సౌకర్యం కల్పించాలని, పాత కమిషనర్ విధానాన్ని కొనసాగించాలన్నారు. కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా దేశమంతా ఎల్‌ఐసి ఏజెంట్లకు పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు టీ కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలసీదారులపై బలవంతంగా రుద్దిన జిఎస్టి రద్దు కోసం చివరి వరకు పోరాటం చేసిన ఘనత ఏవోఐ దే అన్నారు. ఐ ఆర్ డి ఐ ఏ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఏజెంట్లతో నిరసన చేపట్టిన నేపథ్యంలో బీ సగం నిలిపివేశారన్నారు. ఏజెంట్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఏం కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్‌కె గౌస్ బాషా మహాసభలకు సంఘీభావం తెలిపారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు కోశాధికారి ధనుంజయుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రాజ శేఖర్, నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకటరావు, ఆల్ ఇండియా కౌన్సిల్ నెంబర్ పి మహేష్,జోనల్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య, కందుకూరు బ్రాంచ్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మధు, చీదేళ్ల సుబ్బారావు, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల ఏజెంట్లు పాల్గొన్నారు.


ఎఒఐ కందుకూరు బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక

జీవిత బీమా సంస్థ ఏజెంట్ల యూనియన్ కందుకూరు బ్రాంచ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బి మధు ఎం మల్లికార్జురెడ్డి, కోశాధికారి చీదేళ్ళ పిచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఆదివారం ఉదయం కందుకూరు దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్ లో బి మధు అధ్యక్షతన కందుకూరు బ్రాంచ్ మహాసభ జరిగింది. ఎల్‌ఐసి లో జీఎస్టీ రద్దు చేసేందుకు ఏఓఐ అవిశ్రాంతంగా పోరాటం చేసి విజయం సాధించామని డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య అన్నారు.ఏజంట్లు సంక్షేమం కోసం ఏఓఐ కషి చేస్తుందని తెలిపారు.ఎల్ ఐ సిని కాపాడాలని, ఏజెంట్లను రక్షించాలని నినాదంతో ఏఓఐ ఏర్పడిందన్నారు .అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు చీదళ్ళ సుబ్బారావు రాజేశ్వర చారి, చినమాల్యాద్రి ఉన్నారు.



వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు.ఈ అల్పపీడనం 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణమధ్య బంగాళా ఖాతం, పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయు గుండంగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ ప్రభావంతో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచన మేరకు అక్టోబరు 22 మరియు 23 అక్టోబర్ తేదీల్లో సముద్రయాత్రలు చేయరాదని సూచించారు.



హిమాన్షు శుక్లా

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తోటపల్లిగూడూరు మండలం కోడూరు శ్రీ ప్రసన్న విశ్వే శ్వర కోటేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం విజయవాడ డిఎస్టీఓ డిఎస్టిఓ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ఆఫీసర్) వై. స్వర్ణలత దంపతులు గడిపారు. వారు నెల్లూరు త పాలా శాఖ హెచ్పిఎం వై. సుధాకర్ తో కలిసి సందర్శిం చా రు. భర్త సుధాకర్ జన్మదినాన్ని పుర స్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు బండారం మణికంఠ స్వామి దంపతులను ఆశీర్వదించారు.

అదరని.. బెదరని.. కరేడు రైతులు..!

అధికార పార్టీ బెదిరింపులు బేఖాతర్ - భూసేకరణ ప్రక్రియను అడ్డుకుంటున్న వైనం



భూములు ఇచ్చేది లేదని ఉద్యమిస్తున్న కరేడు గ్రామస్తులు (ఫైల్)

అధికారులు ప్రలోభ పెట్టినా..అధికార పార్టీ నేతలు బెదిరింపులకి దిగినా కరేడు రైతులు మొక్కవోని ధైర్యంతో భూసేకరణ ప్రక్రియను అడ్డుకుంటున్నారు. దీంతో ఇప్పటి వరకు భూసేకరణ ప్రక్రియ నామమాత్రంగానే జరిగింది. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేక ఎదురవుతుండటంతో అధికార యంత్రాంగం ముందుకు పోలేకపోతోంది.



ప్రజాశక్తి-కందుకూరు :

ఉలవపాడు మండలంలోని కరేడు ఇండోసోల్ సోలార్ కంపెనీ ఏర్పాటుకు తొలి విడతగా 4800 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మూడు పంటలు పండే భూములను ఇండోసోల్ కంపెనీకి ఇవ్వడానికి అంగీకరించని రైతులు నాలుగు నెలలుగా ఉద్యమిస్తున్న విషయం తెలిసిందే. అదిగో రైతులు ఇన్ని ఎకరాలు ఇచ్చారు. ఇదిగో మరికొందరు రైతులు ఇన్ని ఎకరాలు ఇచ్చారంటూ అధికారులు, ఇండోసోల్ నిర్వాహకులు పదే పదే ఊదరగొడుతున్నా వాస్తవంగా చూస్తే ఇప్పటి వరకు జరిగిన భూసేకరణ నామమాత్రమేనని చెప్పాలి. కారణం రైతులు నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడమే. వారు బెదరడం లేదు.. కరేడు రెవెన్యూలో కొన్ని భూములను రైతులు భూసేకరణకు ఇచ్చిన విషయం వాస్తవమే. అయితే వారిలో కరేడుకు చెందిన రైతులు నామం మాత్రం.అధికార పార్టీకి చెందిన అతి కొద్ది మంది రైతులు మాత్రమే భూసేకరణ కు అంగీకారం తెలిపారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పిన గణాంకాల ప్రకారం 510 ఎకరాలను రైతులు భూసేకరణకు ఇచ్చారు.ఈ రైతుల్లో అత్యధికులు ఇతర గ్రామాల వారు. కరేడు రెవెన్యూలో భూములు ఉన్న ఉలవపాడు, మన్నేటికోట ,ఆత్మకూరు, సింగరాయకొండ, కందుకూరు,ఒంగోలు, చీరాల పట్టణాలకు చెందిన వారే తమ భూములను భూసేకరణకు ఇచ్చారు. ఇలా భూములు ఇచ్చిన పొరుగూళ్ళ వారందరూ రైతులు కాదు. వారిలో ఎక్కువ మంది వ్యాపారులే. వ్యాపారం ద్వారా అర్జించిన నల్లధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. ఆ భూములను ఇన్నాళ్ళగా స్థానిక రైతులకు కౌలుకు ఇచ్చారు. అయినా ఇలాంటి భూములలో ఎక్కువ భాగం పంటలు సాగుకు పెద్దగా అనువైనది కాదు. చౌడు భూములే అత్యదికం.బహిరంగ మార్కెట్లో ఎకరానికి ఏడు లక్షల కుమించి ధర పలకని చౌడు భూములను ఇండోస్సోల్ కంపెనీ 20 లక్షలు రూపాయలు ఇస్తుందఅనడంతో వ్యాపారులు భూసేకరణకు సై కొట్టారు.మరికొన్ని భూములు చౌడు పొలాలుకాప్పటికీ నీటి ముప్పుకు గురయ్యే భూములు. చిల్లా కాలవ పరివాహక ప్రాంతం, కరేడు చెరువు అలుగు ప్రాంతంలో భూములు ఏటేటా నీటి ముప్పుకి గురవుతాయి. పంటల సాగు లాభసాటి కాదు. బహిరంగ మార్కెట్లో తక్కువ ధర పలికే ఇలాంటి భూములను పొరుగూళ్లకు చెందిన రైతులు, వ్యాపారాలు భూసేకరణకు అప్పగించారు. ప్రభుత్వం భూసేకరణకు అనుమతి పొందిన భూముల్లో అత్యధిక పొలాలు ఎకరా 13 నుంచి 20 లక్షల రూపాయలు ధర బహిరంగ మార్కెట్లో పలికే భూములు ఈ భూముల యజమానులైన రైతులు ఇప్పటివరకు భూసేకరణ వద్దంటే వద్దని అంటున్నారు. అధికార పార్టీ నేతలు మరోవైపు అసైన్డ్ భూముల సాగు దారులను బెదిరించి మరీ లొంగదీసుకుంటున్నారు. కరేడు గ్రామ రెవెన్యూలో దాదాపు 500 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. వీటిలో దాదాపు వంద ఎకరాల కరేడు గ్రామ రెవెన్యూ లోని వాకా ,అలగాయపాలెం రైతుల అనుభవంలో ఉన్నాయి. వాస్తవానికి ఈ భూములు అసలైన లబ్ధిదారుల ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న కరేడు దళితవాడ, ధర్మారెడ్డి సంఘం కు చెందిన పేదలు. ఐదారు కిలోమీటర్ల దూరం వెళ్లి సేద్యం చేయడం కష్టం కావడంతో లబ్ధిదారులు ఆ భూములను 30,40 ఏళ్ళ క్రితమే వాకా,



కరేడు గ్రామం ఇదే..

అలాగా యపాలెం రైతులకు అనధికారికంగా విక్రయించారు. అలాంటి అనధికారిక రైతులను అధికార పార్టీ నేతలు బెదిరించి భూసేకరణకు అంగీకార సంతకాలు తీసుకుంటున్నారు. భూసేకరణకు అలాంటి భూములు ఇవ్వకపోతే ప్రభుత్వం ఉచితంగా లాగేసుకుంటుంది. అనుభవంలో ఉన్న రైతులు భూసేకరణకు అంగీకరిస్తే అసలైన లబ్ధిదారులతో రాజీ కుదిరించి సగం డబ్బులు అయినా వచ్చేలా చేస్తాం. అను భవదారులకు అధికార పార్టీ నాయకులు చెబుతున్నారు.దీంతో అనధికారంఅసైన్ భూములను సాగు చేస్తున్న రైతులు భూసేకరణకు అంగీకార పత్రాలు ఇస్తున్నారు. అసైన్డ్ భూములను అనధికారికంగా సాగు చేస్తున్న కొందరు రైతులు హైకోర్టుకు వెళ్లి దావాలు వేశారు. ఇండోసోల్ పరిశ్రమ నిర్వాహకులు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలంటూ ఉలవపాడు మండల రెవెన్యూ అది.కారులపై ఒత్తిడి తెస్తున్నారు. కరేడు రెవెన్యూ గ్రామంలో సుమారు 400 ఎకరాల లో వ్యవసాయ భూములకు రికార్డులు సక్రమంగా లేవు. అడంగల్ లో ఒక ఎకరా పొలం మాత్రమే ఉన్న రైతులు సాగులో రెండు ఎకరాల వరకు భూమి ఉంది. ఇలాంటి లెక్కలు సరి చేయడానికి రెవెన్యూ అధికారులు సహజంగానే సమయం తీసుకుం టున్నారు. అలా కాక వెంటనే ఈ భూములను భూ సేకరణ ప్రక్రియలోకి చేర్చాలని రెవెన్యూ అధికారులను ఇండోసోల్ నిర్వహికులు ఒత్తిడి చేస్తున్నారు. నిబంధనలకి విరుద్ధంగా ప్రక్రియ పూర్తి చేయడానికి ఇష్టపడని అధికారులను మిమ్మలను బదిలీ చేయిస్తామంటూ ఇండో సోల్ పెద్దలు బెదిరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా మంత్రి ఆనం ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పెద్దపెద్ద శబ్దాలు చేసే బాణాసంచా కాకుండా వెలుగుపూలు పర్యావరణహిత దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలి



ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర, జిల్లా, కావలి నియోజకవర్గం ప్రజలందరికీ కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని ఎంఎల్ఎ పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి, సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఎంఎల్ఎ తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపద రాసులతో ఈ దీపావళి ప్రతియింటి సిరులపంట కురిపించాలని కోరుకుంటున్నామన్నారు. తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగు లీనాలని, ఈ దీపావళి మీ ఇంటిలో వెలుగులు నింపాలని, సంక్షేమ వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

సంతోషంగా దీపావళి జరుపుకోవాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ ఆనందంగా జరుపుకునే దీపావళి పండుగను నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణహితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపాలు వెలిగించి దీపకాంతుల వెలుగుల్లో దీపావళి పండుగ జరుపుకోవాలని, పర్యావరణ సహితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ సంతోషకరంగా, ప్రమాదరహిత దీపావళిని జరుపుకోవాలని కోరారు.

ఆరోగ్యకరంగా దీపావళిని జరుపుకోవాలి



ప్రజాశక్తి - ఉదయగిరి : ప్రతిఒక్కరూ ఆనందంగా దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ ఆనందంగా జరుపుకునే దీపావళి పండుగను నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పర్యావరణ సహితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన దీపావళిని జరుపుకోవాలని కోరారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



ప్రజాశక్తి-కోవూరు : వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా కోవూరు నియోజకవర్గ ప్రజలకు పోతిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ తిరుమూరు వాణి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ "అంధకారాన్ని తొలగించి వెలుగులు నింపే ఈ పండుగ ప్రతి కుటుంబానికీ సుఖశాంతులు, ఆనందాలు, ఐశ్వర్యం తీసుకురావాలన్నారు. ప్రతి ఇంటా దీపాలు వెలుగుతూనే హృదయాల్లోనూ ఆశల వెలుగు నిండాలని ఆకాంక్షించారు. యువతను ఉద్దేశించి ఆమె పిలుపునిస్తూ గ్రామాభివృద్ధి, విద్యా పురోభివృద్ధి, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లో ముందుండాలన్నారు. స్నేహం, సేవ, సమర్పణ అనే విలువలతో జీవిస్తే ప్రతిరోజూ దీపావళి అవుతుందన్నారు.

అన్న కాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి-కావలి : ప్రవాస భారతీయులు, సేవాతత్పరులు, కావలి వాస్తవ్యులు, మింది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో ఆదివారం కావలిలోని అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా, కావలి ఉమెన్ ఫోర్స్ అధ్యక్షులు సి.శారద ప్రసంగిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు, ఆర్భాటాలు తగ్గించి వ్యయ ప్రయాసాలతో, వృథా చేయయకుండా పేదలకు ఉపయోగపడే, మంచి కార్యక్రమాలు అన్నదానాలు, నిరుపేదలకు మూడు సార్లు అన్న క్యాంటీన్ ద్వారా భోజనం సరాఫరా చేయడం చాలా సంతోషకరమన్నారు. శ్రీనివాస్‌కు అభినందనలు తెలుపుతున్నామన్నారు. సాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పి.మాధవి, నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పించడానికి, ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి మనసున్న దాతల, సహాయ సహకారంతో కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో వెంకట్రావు, పద్మావతి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సోమశిల జలాశయం నుండి 24 గంటల వ్యవధిలో సుమారు 4, 5, లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో పెన్నా పరివాహక ప్రాంత మండలాల అధికారులు తమ సిబ్బందితో కలసి అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని ఆదివారం తెలిపారు. జలాశయం నుండి నీరు అధికంగా వచ్చే అధికంగా వచ్చే అవకాశమున్నందున చెరువులు, వాగులు, వంకలు, నీటి కుంటలు జలమయ్యే అవకాశముందని, ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లో తహశీల్దార్లు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తగు సమాచారం అందించాలని, రోడ్లపై వాగులు ప్రవహించేచోట సూచికలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం




- రూ.2లక్షల ఆస్తినష్టం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండల పరిధిలోని చెరువు కట్ట వద్ద ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక గిరిజన మహిళ కొప్పాలా శేషమ్మ నివాసం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలకు ఆహుతైంది. సమాచారం ప్రకారం, చెరువు కట్ట ప్రాంతంలో ఉన్న శేషమ్మ పూరిల్లు పైనుగా 11 కెవి విద్యుత్ తీగలు సాగుతున్నాయి. వర్షాలతో కూడిన గాలివానల కారణంగా తీగలు ఒకదానికొకటి తగిలి నిప్పురవ్వలు కురిసాయి. ఆ రవ్వలు శేషమ్మ ఇంటిపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లు మొత్తాన్ని చుట్టుముట్టాయి. మంటలు చెలరేగిన వెంటనే స్థానికులు నీటితో మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. వెంటనే వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే పూరిల్లు పూర్తిగా దగ్ధమైపోయి, ఇంటిలోని గృహోపకరణాలు, ధాన్యం, వస్త్రాలు బూడిదై పోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం సంభవించిందని అధికారులు అంచనా వేశారు. ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దగదర్తి : రోడ్డు ప్రమాదంలో మంగమూరు గ్రామానికి చెందిన మనోజ్ (23) మృతి చెందిన ఘటన మండలంలోని అనంతరం పంచాయతీలోని అల్లూరు రోడ్డు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది, ఎస్ఐ జంపాని కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఉపాధి కోసం మంగమూరు నుంచి డిఎంఆర్ పరిశ్రమలో జాబ్ చేస్తూ ఉండగా ఆదివారం విధులు ముగించుకొని ముంగమూరు వెళ్తుండగా అల్లూరు రోడ్డు వచ్చేసరికి రోడ్డు మార్జిన్‌లో ఏర్పాటు చేశారు. రాళ్లను ఢీకొడంతో రోడ్డుపై పడడంతో తల బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

కూటమి పాలనలో పారిశ్రామిక అభివృద్ధి



ప్రజాశక్తి కోవూరు : రాష్ట్రంలో వైసిపి పాలనలో పూర్తిగా కుదేలైన పారిశ్రామిక రంగం.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి పుంజుకుంటోందని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019-24 మధ్య వైసిపి పాలనలో రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. వైసిఐప పాలకుల నిర్వాకం, పారిశ్రామిక వేత్తలపై కక్షపూరిత చర్యల వల్ల అనేక కంపెనీలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయాయని విమర్శించారు. అమరరాజ, లూలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ వంటి ప్రముఖ సంస్థలు వైసీపీ వేధింపుల వలన ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెట్టాయని గుర్తుచేశారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలు చూసి జీర్ణించుకోలేక వైసిపి నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికైనా వారు తమ వైఖరి మార్చుకోవాలని చేజర్ల వెంకటేశ్వరరెడ్డి హితవు పలికారు.

ఆత్మకూరు ఆస్పత్రిపై విషప్రచారం

- ప్రభుత్వ ఆసుపత్రి ఘటనపై స్పందించిన మంత్రి ఆనం
- మంత్రి ఆదేశాలతో ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు
- వర్షం కారణంగా కొద్దిసేపు మాత్రమే కరెంటు పోయిందని, తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులకు తెలిపిన రోగులు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యతో రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు వస్తున్న వార్తలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఆదివారం మంత్రి ఆదేశాలతో ఆర్‌డిఒ బి.పావని, డిఎస్‌పి కె.వేణుగోపాల్, కూటమి నాయకులు ఆసుపత్రిని పరిశీలించారు. శనివారం రాత్రి విద్యుత్ సమస్య తలెత్తిందంటూ.. రోగులు చంటి బిడ్డలు చాలా ఇబ్బందులు పడ్డారనే వార్త మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి వెళ్ళింది. దానిపై స్పందించిన మంత్రి ఇటు అధికార యంత్రాంగాన్ని.. అటు కూటమి నాయకులను పరుగులు పెట్టించారు. ఆదివారం ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు, నాయకులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. జనరేటర్ పనితీరును స్వయంగా సిబ్బందితో ఆన్‌చేసి పరిశీలించారు. అనంతరం హాస్పిటల్‌లోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. కేవలం 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే విద్యుత్ ఆగిందని, తమకే సమస్య తలెత్తలేదని రోగులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ మునికృష్ణ మాట్లాడుతూ విద్యుత్ లో ఓల్టేజ్ వల్ల సమస్య తలెత్తిందని, పది నిమిషాల్లోనే జనరేటర్ స్టార్ట్ చేశారని, ఎలాంటి సమస్య లేదని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఆస్పత్రిని పరిశీలించామన్నారు. ఎలాంటి సమస్య లేదని ఆయన తెలిపారు. వర్షం కారణంగా జనరేటర్ వేయడం ఆలస్యమైందన్నారు. బిజెపి జిల్లా నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి ఆస్పత్రిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం దానిని 150 పడకలకు విస్తరించేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఎప్పటికప్పుడు ఇక్కడ జరుగుతున్న విషయాలను తెలుసుకుంటున్నారని వివరించారు. రోగులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి ఆనం ఎప్పటికప్పుడు ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ గంగాధర్, స్థానిక అధికారులు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి టౌన్ అధ్యక్షులు నున్న సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రోగులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ పావని

హైర్‌బస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

హైర్‌బస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కావలి డిపో హైర్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్లకు చాలా సమస్యలు ఉన్నాయన్నారు. తక్కువ జీతాలు ఇచ్చి యాజమాన్యం శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్కువ జీతాలు ఇచ్చి, ఎక్కువ పనులు చేస్తున్నారని బోనస్, యూనిఫారంతో పాటు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదన్నారు. ఇది చాలా అన్యాయమన్నారు. అంతేకాకుండా డ్రైవర్లకు యాజమాన్యం ఒత్తిడి కూడా ఉన్నదన్నారు. పని భద్రత లేదన్నారు. 10 నుండి 15 సంవత్సరాలుగా డ్యూటీలు చేస్తున్న వేతనాలు లేవన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్యంగా పోరాటాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, విజయ, జి.మధు సూదన్ రావు తోపాటు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పి.పెంచలయ్య, అధ్యక్షులుగా ఎం.రమేష్, ఉపాధ్యక్షులు పి.రాజేష్, కార్యదర్శి జి.హరిప్రసాద్, జాయింట్ కార్యదర్శి కె.శ్రావణ్ కుమార్, ట్రెజరీగా ఎస్.కె.ఆజాద్ తో పాటు మొత్తం 11మందితో సభ్యులు ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

మౌలిక వసతుల పేరుతో దోపిడీ..

- ఒక్కో దుకాణం నుంచి రూ.45వేల వసూళ్లు
- టిడిపి కౌన్సిలర్ నిర్వాకం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే బాణాసంచా దుకాణాల వద్ద టిడిపి కౌన్సిలర్ మౌలిక వసతుల పేరిట భారీ దోపిడీకి ప్రయత్నాలు చేపట్టాడు. లైసెన్సులు మౌలిక వసతుల పేరిట ఒక్కొక్క దుకాణం నుంచి అధికారుల పేరిట రూ.45 వేలు వసూలు చేసినట్టు దుకాణ నిర్వాహకులు వాపోయారు. అయితే తమ దుకాణాలు వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో తాము నిర్వేరపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దానివల్ల తాము అధిక ధరలకు బాణాసంచాలు విక్రయించాల్సి వస్తుందని నిర్వాకులు వాపోయారు. ఈ దోపిడీ కారణంగా ప్రజలపై కూడా టపాసులు అధిక రేట్లు భారం పడుతుందని వాపోయారు.





ట్రంప్‌ను నరకాసున్ని చేసి దగ్ధం చేసిన మహిళలు

ట్రంప్ చిత్రపటం దగ్ధం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను దీపావళి పండుగ సందర్భంగా నరకాసుడిని చేసి నరకాసునివధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఆత్మకూరు పట్టణంలోని ఏకలవ్య నగర ప్రాంతానికి చెందిన మహిళలు నరకాసుని వధ సందర్భంగా వినూత్న తరహాలో ఆలోచన చేశారు. దేశంపై అధిక సుంకాలు విధిస్తూ ఇండియాను ఇబ్బంది పెట్టే తరహాలో వ్యవహరించిన ట్రంప్‌ను నరకాసుడిగా భావిస్తూ నరకాసుని వధ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రమణయ్య, శేషయ్య, పోలయ్య, కృష్ణప్రసాద్, మహేంద్ర, వినుకొండ పద్మమ్మ, శేషమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

రేషన్ అక్రమ రవాణాపై చర్యలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులకు సహకరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్.షానవాజ్ కోరారు. స్థానిక సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ బియ్యాన్ని ప్రతినెలా అందజేస్తూ చేయూతనిస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అటువంటి రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమ మార్గాలలో దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దోపిడీదారులకు కొందరు పౌరసరఫరాల శాఖ అధికారులు సహకరిస్తూ, అవినీతికి పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయన్నారు. రేషన్‌బియ్యాన్ని అక్రమ మార్గాలలో దోచుకుంటున్న దోపిడీదారులు, జిల్లాలోని పలు రైస్ మిల్లులలో దాచుకుంటున్నారని తెలిపారు. మరలా బియ్యాన్ని ఇతర రాష్ట్రాలలో అమ్ముకునేందుకు, కొందరు అధికార పార్టీ నాయకుల, అధికారుల అండదండలు ఉన్నాయని విమర్శలు ఉన్నాయని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, అమ్మకాలపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని కోరారు. దోచుకుంటున్న బియ్యం అక్రమ రవాణా దారుల పై చర్యలు తీసుకొని, సహకరిస్తున్న ఆ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్.షాజహాన్, సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భూమిని లాక్కోవద్దు..

ప్రజాశక్తి-ఉదయగిరి

గ్రామ ప్రజలకు అవసరంలేని పరిశ్రమలు తమకొద్దు అని, తమ పిల్లల గ్రామ అవసరాలకు భావితరాలకు ఇళ్ల స్థలాలకు ఉపయోగపడే భూమే తమకు ముద్దు అంటూ ఎపి రైతుసంఘం, సిపిఎం, ఎంపిటిసితో శకునాలపల్లి, పుల్లాయపల్లి పంచాయతీల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కుర్రపల్లి గ్రామంలో వారు ప్రజలతో ప్రజల అనుమతులేని పరిశ్రమలు వద్దంటూ గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. అనంతరం శకునాలపల్లి, పుల్లాయపల్లి పంచాయతీ ప్రజలు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కంటికి రెప్పలగా కాపాడుకుంటూ ఇంటి స్థలాలు కోసం ఏర్పాటు చేసుకొని నిరీక్షిస్తున్నామన్నారు. పుల్లాయపల్లి పంచాయతీలో పేదలకు పంపిణీ చేసిన భూమీని దుర్మార్గము ప్రభుత్వ కనీసం ప్రజలకు విషయ కూడా తెలపకుండా పరిశ్రమల పేరుతో భూసేకరణ చేయడం అత్యంత సోషణీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలతో కనీసం ప్రజా అభిప్రాయ సేకరణ కూడా లేకుండా భూమిని కేటాయించడం చాలా దుర్మార్గమని ప్రభుత్వం అధికారుల తీరుపై మండిపడ్డారు. తమ ప్రాణం పోయినా మా భూమి ఇవ్వమంటూ పరిశ్రమలు పెట్టాలంటే దూర ప్రాంతంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడే రమణయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య నాయకులు పి.వెంకటశ్వర్లు, పెంచల రాజు, చెనకేశవులు, శ్రీనివాసులు, మహిళా నాయకురాలు ఇ.సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-వింజమూరు

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి తెలిపారు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే వింజమూరు మండలంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ ఓటు చోరీ ద్వారా గద్దెనెక్కి ప్రజల ఓటు హక్కును అపహస్యం చేశాయన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రజలఓట్లు దోచుకొని మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారం దక్కించుకుందన్నారు. ఓటర్ల జాబితాలోని అవకతవకలను సృష్టించి పంతం లేని ఓటర్ల జాబితాను ప్రవేశపెట్టి ఓట్‌చోరీ కార్యక్రమానికి పాల్పడ్డారన్నారు. దానివల్ల నిజమేనా హోటల్లో తమ ఓటు హక్కును కోల్పోవడం జరిగిందని తెలిపారు. దానంతటికీ కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యత వహించాలని తెలిపారు. ఇందులోని టౌన్‌లో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం.రాజగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

బాణసంచా దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలో దీపావళి పండుగను పురస్కరించుకొని, బాణాసంచా దుకాణా దారుల షాపులకు ఆకస్మికంగా సంఘం సర్కిల్ సిఐ వేమారెడ్డి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను ఉంచుకొని పలు సూచనలు జారీ చేశారు. ప్రతి టపాసు దుకాణానికి మధ్య కనీసం 10 అడుగుల దూరం ఉండాలన్నారు. ప్రతి దుకాణంలో 200 లీటర్ల నీరు, ఇసుక డ్రమ్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ తప్పనిసరిగా ఉంచాలని, మద్యం సేవించి షాపుకు వచ్చే వారి పట్ల కొంచెం ఏకాగ్రతతో పరిశీలనగా షాపు లోపలికి రాని ఇవ్వకుండా వారికి కావల్సిన టపాసులు ఇచ్చి పంపాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, లైసెన్సులు కూడా రద్దు చేస్తామని, కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తాయని, ఎక్కడైనా నియమ నిబంధనలు అతిక్రమిస్తే, మాకు కాల్ చేయాలని తెలియజేశారు. ఎఎస్‌పేట విఆర్‌ఒలు కృష్ణప్రసాద్, రమణయ్య, ఎస్ఐ ఏ.సైదులు, ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న పోలీసులు

విరిగిన కొండ చరియలు

ప్రజాశక్తి-సంగం

సంగంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి కొండ వద్ద ఉన్న జాతీయ రహదారిపై కొండ చరియలు విరిగిపడ్డాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్ అర్ధరాత్రి వెంటనే స్పందించిన తన సిబ్బందితో కలిసి రహదారిపై పడిన కొండ చరియలను తొలగించి.. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ వాహనదారులు కొండ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్న సమయంలో వాహనదారులు వెంటనే 112కి కానీ తమకు కానీ వెంటనే ఫోన్ చేస్తే స్పందించి అక్కడికి చేరుకుని సహాయం చేస్తామని తెలియజేశారు.

స్నాక్ స్పాట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో రూపాయి మిద్దె సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "స్నాక్ స్పాట్" ఫుడ్ సెంటర్‌ను ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించి ఆదరాభిమానాలు చూరగొనాలని కోరారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఎంఎల్ఎ కోరుకున్నారు.

యువనేత మృతితో దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-కావలి

టిడిపి యువనేత మాలేపాటి భానుచందర్ అకాల మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన లేని లోటు దగదర్తి పార్టీకి లోటని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. భాను అకాల మరణం సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఆదివారం నివాళులర్పించారు. రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

లైబ్రరీలో 'చదవటం మాకిష్టం'

ప్రజాశక్తి-కావలి : కావలి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా కంటూ ది లైబ్రరీ ప్రతి ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లలతో పంచతంత్రం, నీతి కథలు చదివించారు. వారితో చదివిన కథలు స్టోరీలను చెప్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఆదివారం గ్రంథాలయానికి విచ్చేసి పిల్లల కథల పుస్తకాలు, ప్రముఖ జాతీయ నాయకుల పుస్తకాలు మరియు ఇతరములైన పుస్తకాలను చదివి మంచి విజ్ఞానం పొందవలసినదిగా విద్యార్థులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో, మదన్, పాఠకులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య చెత్త..అవస్థల్లో ప్రజలు..

- మురికికూపంగా జీ ప్లస్ త్రీ ఇళ్ల పరిసరాలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం జి ప్లస్ త్రీ ఇళ్ల వద్ద పెద్ద ఎత్తున చెత్తను వేయడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారింది. కందుకూరు పట్టణంలోని గుర్రం వారి పాలెం వద్ద మున్సిపల్ డంపింగ్ యార్డ్ ఉంది.పట్టణంలోని చెత్త మొత్తం అక్కడ పోస్తారు. పట్టణంలో నిత్యం సేకరించే చెత్తను గత 20 సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ లో పోయడంతో పూర్తిగా నిండిపోయింది. చెత్త వేయడం కష్టంగా మారింది. డంపింగ్ యార్డ్ ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. డంపింగ్ యార్డ్ లోని వ్యర్థాలు దుర్వాసన రావడంతో పాటు ఆకతాయిలు చెత్తను తగలబెట్టడంతో అక్కడి పొగ మొత్తం నివాస ప్రాంతాలకు చేరి తీవ్ర ఇబ్బందికరంగా తయారైంది. ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యను మున్సిపల్ అధికారులతో పాటు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను అక్కడి నుండి తరలించాలని నిర్ణయించారు. డంపింగ్ యార్డ్ లో తరలించిన చెత్తను తీసుకువచ్చి ప్రజల నివసిస్తున్న జి ప్లస్ త్రీ ఇళ్లవద్ద లారీలు కొద్దీ పోయడం ప్రారంభించారు. దుర్వాసనతో పాటు కాలుష్యం తమకు ఇబ్బందికరంగా మారిందని ఆ ప్రాంత ప్రజలు చెత్త లారీలను కొద్ది రోజుల క్రితం అడ్డుకున్నారు. అప్పటి నుంచి చెత్తను అక్కడ పోయడం నిలిపివేశారు. మళ్లీ తిరిగి నాలుగు రోజులుగా పెద్ద పెద్ద టిప్పర్లలో తెచ్చి జి ప్లస్ త్రీ ఇళ్ల వద్ద పోస్తున్నారు. ప్రజలు ఇక్కడ పోయొద్దని కోరుతున్నారు. ఎంత కాలంగా డంపింగ్ యార్డ్ లో నిల్వ ఉండి కంపు కొడుతున్న చెత్తను తెచ్చి తాము నివసించే ప్రాంతాలలో పోయడం ఇబ్బందిగా ఉందని ప్రజలు అంటున్నారు. పెద్దపెద్ద టిప్పర్లలో చెత్తను తెచ్చి పోయడం వల్ల గడ్డంవారికొష్టాలు కు పోయే రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు చెప్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి జి ప్లస్ చెత్తను పోయకుండా ఆపాలని కోరుతున్నారు.



కందుకూరు జీ ప్లస్ త్రీ ఇళ్ల వద్ద పోసిన చెత్త

'డిబిఎస్'లో హ్యాండ్ బాల్ పోటీలు

ప్రజాశక్తి-కావలి

సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ బాల్ పురుషులు, మహిళలు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 19వ తేదీన కళాశాలలో చాలా ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రెటరీ దామిశెట్టి బాల సురేష్ బాబు, కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచిస్త్రీలు, పురుషులు క్రీడాకారులు వివిధ జిల్లాల నుండి పాల్గొన్నారు. ఈ పోటీలు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటీతత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సిద్ధం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత యువతి యువకులు చక్కటి ప్రదర్శన ద్వారా జాతీయస్థాయికి ఎదగాలని ఆయన కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది కాగలదన్నారు. ఈ సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ బాల్ నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి టి.సురేష్, ప్రెసిడెంట్ కె.బాలాజీ నిర్వహించడంలో సహకరించారు. టోర్నమెంట్ డెవలప్మెంట్ సెక్రెటరీ దామోదర్ రెడ్డి, కళాశాల పిడి దాసరి శివసాగర్ కుమార్, పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల మేనేజ్‌మెంట్ పురుషులు విభాగంలో ఫస్ట్ ప్లేస్ కర్నూల్, రెండ ప్లేస్ కడప, మూడో ప్లేస్ నంద్యాల, మహిళల విభాగంలో ఫస్ట్ ప్లేస్ కడప, రెండోప్లేస్ నంద్యాల, మూడో ప్లేస్ నెల్లూరు విజేతలగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్ బాబు, అనిల్, సంజయ్, కోచులు మేనేజర్లు పాల్గొన్నారు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి



వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గంలోని 696 మందికి ఇప్పటి వరకు రూ.6,17, 48,841 కోట్లు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో 57మంది లబ్ధిదారులకు రూ.37,22,710 చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోనే సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. మొత్తం 1000 అప్లికేషన్లు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 696మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎంఎల్ఎ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కావలి నియోజకవర్గంలోని అభివృద్ధిని పరుగులు పెట్టి స్తున్నారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ప్రథమస్థానంలో ఉందన్నారు.

మంత్రిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని జిల్లా జనసేన నాయకులు విజయవాడలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ పరిస్థితి గురించి చర్చించారు. కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా జనసేన నాయకులు నారదాసు రవి, అనిల్ రాయల్ బండిలు ఉన్నారు.